# ఓట్ల తొలగింపుపై కేంద్ర చర్యలను వ్యతిరేకించాలి: మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ-నవభూమి:**బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు పై ఎన్నికల సంఘం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎం కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను ఓటర్ జాబితాలోని తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మళ్లీ అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, రెమీదాల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, అరుణ, ఊర్మిళ, గోవర్ధనా, దేవయ్య, పిల్లుట్ల సైదులు, అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, వదూద్, ఆశీర్వాదం, రవినాయక్, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, పాపిరెడ్డి, రామారావు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

### సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 8:-** భారత వాతావరణ శాఖ హైదరాబాద్ నుండి జారీ చేసిన హెచ్చరికల మేరకు నల్లగొండ జిల్లాలో భారీ వర్షపాతం దృష్ట్యా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని ప్రతి డివిజన్ పరిధిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ సమక్షంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ శుక్రవారం ప్రారంభించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కంట్రోల్ రూం లో సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. మిర్యాలగూడ డివిజన్ కంట్రోల్ రూమ్ నంబర్ (24ఐ7), 086892 95001 లకు ఫోన్ కోరారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎండి. అబ్బాస్, జూనియర్ అసిస్టెంట్ ఎండి. జమాల్ ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 08:** భూదాన్ పోచంపల్లి మండలంలోని కప్రాయపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గోదల సుధాకర్ గౌడ్, ప్రియపుత్రుడైన చంద్రశేఖర్ గౌడ్ వివాహం రంగారెడ్డి జిల్లా అబ్దుల్పూర్ మెట్ లోని పీఎంఆర్ గార్డెన్స్ లో జరగగా ఇట్టి వివాహానికి మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, సుంకరి రవి ,సిద్ధగోని లింగస్వామి తదితరులు ఉన్నారు.

## మండల శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 08:** శుక్రవారం పురపాలక కేంద్రంలోని శాలివాహన సంఘ భవనంలో మండల శాలివాహన కమిటీ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా శాలివాహన కమిటీ కన్వీనర్ దారపల్లి ప్రవీణ్ కుమార్ , కో కన్వీనర్ఓర గంటి గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల శాలివాహన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం అధ్యక్షులు వంగూరి రాజు, గౌరవ అధ్యక్షులు శనిగారం ఇస్తారి, వంగూరి పెంటయ్య ఉపాధ్యక్షులు గుండాల లింగ స్వామి, మరిపాల రమేష్, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి వెంకటేశం, కొల్లూరి భాస్కర్, కోశాధికారి కామిశెట్టి రాజు సభ్యులుగా వంగూరి బాలయ్య, గంగాధరి సత్తయ్య, మరిపాల సోమయ్య, నడికుడి వీరయ్య, బండారి రాములు, తీగుళ్ల బాలరాజు శనిగారం రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఫిర్యాదులకు టిజిఎన్‌పిడిసిఎల్ కొత్త వాట్సాప్ సదుపాయం

**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 8, నవభూమి ప్రతినిధి:** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఉత్తర తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ – టిజిఎన్‌పిడిసిఎల్) వినియోగదారుల సౌకర్యార్థం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ వాట్సాప్ చాట్‌బాట్ సేవను అధికారికంగా ప్రారంభించింది. ఇకపై విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, ప్రశ్నలు, సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే మొబైల్ ద్వారా నేరుగా చాట్ ద్వారా సేవలు పొందవచ్చు. ఈ చాట్‌బాట్‌లో వినియోగదారులు తమ ఇష్టమైన భాషలో తెలుగు లేదా ఇంగ్లీష్‌లో చాట్ చేయవచ్చు.

ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే వినియోగదారునికి ప్రత్యేక కంప్లైంట్ ఐడి లభిస్తుంది. ఈ ఐడి ద్వారా సమస్య పరిష్కారం పురోగతిని రియల్‌టైమ్‌లో ట్రాక్ చేసుకోవచ్చు. అదేవిధంగా, ఇప్పటికే ముగిసిన ఫిర్యాదుపై సంతృప్తి లేకుంటే తిరిగి తెరచుకునే అవకాశం కూడా కల్పించారు.

అత్యవసర పరిస్థితుల్లో నేరుగా లైవ్ ఏజెంట్‌తో చాట్ చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. సేవను ఉపయోగించాలనుకునే వినియోగదారులు ముందుగా 7901628348 నంబర్‌ను వాట్సాప్‌లో సేవ్ చేసుకుని, Hi TGNPDCL అని మెసేజ్ పంపాలి. వెంటనే ఆటోమేటెడ్ చాట్ ప్రారంభమవుతుంది. విద్యుత్ వినియోగదారుల సమస్యలను వేగంగా, సులభంగా పరిష్కరించేందుకు ఈ సరికొత్త డిజిటల్ వేదిక మరింత దోహదపడనుంది.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా

- 14 నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- ప్రధాన నిందితుడు కోసం గాలింపు: డీఎస్పీ రాజశేఖర్ రాజు
- 7.400 కేజీల గంజాయి,కారు 3 బైకులు 10 సెల్ ఫోన్ల స్వాధీనం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 8:-** అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర నిందితులను మిర్యాలగూడ టూ టౌన్ ,మిర్యాలగూడ రూరల్ పోలీసులు పట్టుకున్నట్లు డిఎస్పి కె.రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం 2 టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన భూక్య హనుమానాయక్, సింగాల కాటంరాజు నరసరావుపేట జిల్లా కారంపొడికి చెందిన మద్దూరి చంటిలు జల్సాలకు అలవాటు పడి ఒక గ్రూపుగా ఏర్పడి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఆనంద్ గురు నుండి గంజాయి కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన కొందరు యువకులతో పరిచయం పెట్టుకొని వారికి అధిక ధరలకు గంజాయి అమ్ముతున్నారని చెప్పారు. ముగ్గురు రెండు గ్రూపులుగా విడిపోయి ఈనెల 7న గురువారం కారులో ఐదున్నర కిలోల గంజాయి బైకుపై రెండున్నర కిలోల గంజాయిని మిర్యాలగూడకు తీసుకెచ్చి అమ్ముతుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్టు తెలిపారు. వీరి నుండి ఒక కారు ఏడున్నర కిలోల గంజాయి 3 బైకులు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిని విచారించగా నరసరావుపేటకు చెందిన మద్దూరీ చంటి, మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ రియాజ్, మహమ్మద్ అర్షత్, అయూబ్, మహమ్మద్ సలీం అక్బర్, మహమ్మద్ జునైద్ అలీ, షేక్ అఫ్రోజ్ ,కుర్ర సందీప్, ఎండి.సో హెల్, ఎండి నసిరోద్దీన్ బాబా, ఎస్కె సమీర్, ఎండి సమీర్, ఖానాపురం శరత్ లను అదుపులో తీసుకున్నామని తెలిపారు. ప్రధాన నిందితులైనా ఒడిస్సా రాష్ట్రనికి చెందిన ఆనంద్ గురు, భూక్య హనుమాన్ నాయక్, సింగాల కాటంరాజులు పరారీలో ఉన్నారని వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడ కేసును చేదించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య, రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, టూ టౌన్ ఎస్ఐ బి.రాంబాబు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## పిడిఎస్ బియ్యం రవాణా ముఠా

# ఐదుగురు నిందితుల అరెస్టు

- రూ.10.50 లక్షల సొత్తు, లారీ స్వాధీనం
- డిఎస్పి రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 8:-** పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ఐదుగురు నిందితుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఒక లారీ, రూ.10.50 లక్షల విలువచేసే బియ్యమును స్వాధీన పరుచుకున్నట్లు డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక టూ టౌన్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్ గుంటూరు జిల్లాలోని పత్తిపాడు ఏరియాలో వట్టి చెరుకూరు మండలంలో చామలమూడి గ్రామంలో వెంకట సుబ్బారావు పద్మజా రైస్ ట్రేడర్స్ లో గుమస్తాగా పనిచేస్తూ అప్పి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రైస్ మిల్లు పరిసరాలలో ఉన్న వట్టి చెరుకూరు, నల్లపాడు, లాలాపేట, కాకాని, పత్తిపాడు లోని అనేక గ్రామాలతోపాటు రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుండి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారి నుండి పిడిఎస్ బియ్యం సేకరించి పాలిష్ చేసి అధిక ధరలకు ఆర్మూరు, ఒరిస్సా, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి, కాకినాడ ప్రాంతాలకు విక్రయించేవారని తెలిపారు. గుజరాత్ కు చెందిన మనసుక్ భాయ్ చేసిన ఆర్డర్ కు గాను ఈనెల 5న 600 తెల్లని ప్లాస్టిక్ సంచిలలో 300 గంటల పిడిఎఫ్ బియ్యం లోడ్ చేసి పద్మజా రైస్ ట్రేడర్స్ మిల్లు రసీదులు రాసి దానిని గుజరాత్ కాకినాడకు సంబంధించిన బ్రోకర్ రమేష్ కు సంబంధించిన శ్రీ వెంకటేశ్వర రైస్ ట్రేడర్స్ రసీదు పై నమోదు చేసి తరలిస్తుండగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా దందాలో ప్రమేయం ఉన్న గుంటూరుకు చెందిన కొమ్మలపాటి శ్రీనివాస్ వెంకట సుబ్బారావు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన మహేష్ రెడ్డి, నరసరావుపేటకు చెందిన షకీలా, శ్రీనివాస్, గుజరాత్ కు చెందిన డ్రైవర్ మనుబాయి మక్వేన అరెస్టు చేశామని తెలిపారు. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన బ్రోకర్ రమేష్, సాయి కొనుగోలు దారుడు మన్సుక్ బాయ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. వీరి నుండి ఒక లారీ, రూ.10.50లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనపరచుకున్నట్లు చెప్పారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పిడిఎస్ బియ్యం రవాణా చేసిన అమ్మిన, కొనుగోలు చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచూ పిడిఎస్ బియ్యం రవాణా చేసినట్లయితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని పేర్కొన్నారు. కేసును చేదించిన వాడపల్లి శ్రీకాంత్ రెడ్డి త్రిపురారం ఎస్ఐ కే.నరేష్ లను అభినందించారు.

## వర్షాల నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 08:**రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని జూలూరు, రుద్రెల్లి మూసి వాగు ఉధృతి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పురపాలక కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన అస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ప్రజలు ఇచ్చిన భూభారతి దరఖాస్తులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో మూసి పరివాహ ప్రాంతా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పొంగుతున్న మూసి వాగుల నేపథ్యంలో ప్రజలు రాకపోకల సమయంలో ప్రవాహంలో దాటడానికి ప్రయత్నించకూడదని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న తాసిల్దార్ లందరిని అప్రమత్తం చేస్తామని ఆయన తెలిపారు వాగులు పొంగే చోట కట్టదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసామని ఆయన అన్నారు. విద్యాశాఖకు సంబంధించి పాత భవనాలు పాత గోడలు ఉన్నచోట విద్యార్థులను పట్ల జాగ్రత్తగా ఉండి అక్కడికి రాకుండా చూసుకొని అవసరమైతే వేరే చోట పాఠశాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించామని ఆయన తెలిపారు. పశు సంవర్ధక శాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని జీవాలకు ఎలాంటి సృజనలు వ్యాధులు రాకుండా టీకాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ప్రజలు ఈ వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకునే బాధ్యత ప్రజల దీనని ఆయన సూచించారు. నీటి నిలువల ద్వారా ముఖ్యంగా డెంగ్యూ కు సంబంధించిన దోమలు నిలవనీటిలోనే అవి వృద్ధి చెందుతాయని వీటిని అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ఆయిల్ బాల్స్ ను సిద్ధం చేస్తామని నీటినిలువల చోట వాటి లార్వాలు అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ద్వారా అరికట్టవచ్చుని ఆయన తెలిపారు. ఈ సీజన్లో ప్రజలంతా కాచి వడగట్టిన నీరును మాత్రమే తాగాలని వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. భూభారతి రెవెన్యూ సదస్సులో ప్రజలు భూదాన్ భూములు, వక్త భూములు, చెరువులకు సంబంధించిన భూముల పై దరఖాస్తులు తీసుకున్నారని ఆయన తెలిపారు కాగా ఇవన్నీ నిరాధారణ దరఖాస్తులను ఆయన తెలిపారు ఇప్పటికే తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి ఒక్క దరఖాస్తు ని క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం సంబంధిత పనులను పూర్తి చేస్తున్నారని ఆయన ఎమ్మార్వో సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, నాయబ్ తాసిల్దార్ నాగేశ్వరరావు,ఎమ్మార్ై వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మండల ఆర్యవైశ్య ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్



**భూపాలపల్లి,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల ఆర్యవైశ్య సంఘం 2025 - 27 నూతన కార్యవర్గం ఎన్నిక కొరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేసారు. 12 తేదీ మంగళవారం రోజున ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 3.00 గంటల వరకు నామినేషన్ పరిశీలన,అనంతరం నికర జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపాడు.తేదీ.14/08/2025 గురువారం రోజున ఉపసంహరణ,తుది జాబితా ప్రకటన ఉంటుందని, 19 మంగళవారం రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని,తదుపరి 3.00 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమై అనంతరం ఫలితాలను ప్రకటించడం జరుగు తుందని ఒక ప్రకటనలో తెలియజేసాడు. రేగొండ మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో నామినేషన్ లు స్వీకరించడం జరుగు తుందని తెలిపారు. రేగొండ మండలం లోని ఆసక్తి గల ఆర్యవైశ్య సోదరులు ముందుకు వచ్చి నామినేషన్ వేయాలని, మండలం లోని ఆర్యవైశ్య సోదర, సోదరీ మనులందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరాడు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం తుది జాబితా ఎలక్షన్ ఆఫీసర్ ప్రకటించడం జరుగుతుందని తెలిపాడు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు







**భూదాన్ పోచంపల్లి నవ భూమి ప్రతినిధి ఆగస్టు 08:**పురపాలక కేంద్రంలో శ్రావణ శుక్రవారం నీ పురస్కరించుకొని స్థానిక లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో లక్ష్మీనారాయణ భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించుకున్నారు. అనంతరం ముత్తైదువులు ఒకరికి ఒకరు వాయనాలు ఇచ్చుకుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మహానదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కాగా మార్కండేయ స్వామి దేవాలయంలో శంకర భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు సందర్భంగా మహిళలు భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాలలో మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ అంకం వినోద్, లక్ష్మీనారాయణ భజన మండలి అధ్యక్షులు అంకం గోవర్ధన్, ఉపాధ్యక్షులు జోబు ఉమేష్, ప్రధాన కార్యదర్శి పాపని నారాయణ, సహాయ కార్యదర్శి పోవడం మధు, కోశాధికారి అంకం బాలాజీ, శంకర మహిళా భజన మండలి అధ్యక్షురాలు గుర్రం వజ్రమ్మ, చిట్టిప్రోలు వసంత తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి




**భూపాలపల్లి,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ అగ్నిమాపక కేంద్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉండడం వల్ల చుట్టూ ప్రక్కల మండలాలు చిట్యాల,టేకుమట్ల, మొగుళ్ళపల్లి లోని గ్రామాలలో ఏదేని ప్రమాదం జరిగినచో అగ్ని మాపక వాహనం వచ్చే సరికి రెండు గంటల సమయం పడుతుందని,ఆ లోపు ప్రమాదం సంభవించిన చోట కాలి బూడిద అవు తుందని పేర్కొన్నారు. మొన్నటికి మొన్న టేకుమట్ల మండల కేంద్రంలో మారుతి ఫ్యాషన్స్ ప్రమాదవశత్తు అగ్ని ప్రమాదం జరుగగా,సుమారు రెండు గంటల తర్వాత అగ్ని మాపక శకటం వచ్చిందని,అదే చిట్యాల మండల కేంద్రంలో ఉంటే సకాలంలో వచ్చి ఉండేదని,అంత బారీ నష్టం కూడా జరిగేది కాదని అన్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిట్యాల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్




**జనగామ నవభూమి ప్రతినిధి:** మాసవారి తనిఖీల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. ముందుగా భద్రతను పరిశీలిస్తూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. రిజిస్టర్లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డిఓ గోపి రామ్, తాహాశిల్దార్ హుస్సేన్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి శ్రీకాంత్, ఎలక్షన్ సిబ్బంది, భద్రత సిబ్బంది ఉన్నారు.

## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

### వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి

### ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమిప్రతినిధి :** జిల్లాలోకొనసాగు తున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్24గంటలు పని చేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు ఇళ్లకు నష్టం రహదారులు ధ్వంసం చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సమస్యలను తక్షణమే తెలియజేయలని అధికారులు వెంటనే చర్యలను తీసుకుంటారన్నారు.

నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
శనివారం
09 ఆగస్టు,2025

## శ్రీ మద్దెలమ్మ దేవి బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 08:**పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవి ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో ఆలయ చైర్మన్ సూరపల్లి రాము ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఆయనను కోరారు అనంతరం శాలువాలు కప్పి సన్మానం చేశారు . ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు మాట్లాడుతూ శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, గాయత్రి హెూమాలు , ఆదివారం మధ్యలమ్మ దేవి కి బోనాలను కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని సాయంత్రం వేళ అంగరంగ వైభవంగా మార్కండేయ స్వామి దేవాలయం నుండి అమ్మవారికి చేనేత మగ్గం పై చీరను తయారు చేసుకుంటూ పలారం ఊరేగింపు బండి కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శి కడవేరు రమేష్, సహాయ కార్యదర్శి సీతా రాజేంద్రప్రసాద్, కోశాధికారి తడక వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సీత భాస్కర్, సూరపల్లి వాసుదేవ్,మంత్రి రాములు, చిక్క బిక్షపతి, వనం కృష్ణ, వనం చంద్రశేఖర్, ఏల కిరణ్ కుమార్, గుజ్జ శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, తడక అనిల్, నామాల హరిబాబు, బిట్ల గణేష్, సీత చందు,, గర్దాసు నరేష్, ఆటిపాముల లక్ష్మి, భ్రమరాంబ, కస్తూరి సుజాత గౌరవ సభ్యులు మెరుగు యతినందం, దోర్నాల మధుసూద, కడవేరు చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ వారాహి దేవి విగ్రహ ప్రతిష్ఠ



**కాటారం,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:**మలహర్ రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించిన శ్రీ వారాహీ దేవి యంత్ర,విగ్రహ ప్రతి ష్ఠాపన,అలాగే నవగ్రహ యంత్ర మహెూత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య యంత్రాలు,విగ్రహాలను ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చి,శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీనుబాబు ప్రత్యేక పూజలు,హెూమాలు, అర్చనలు నిర్వహించి,గ్రామ ప్రజల శ్రేయస్సు,సుఖ సంపదల కోసం ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో సానుకూల వాతావరణాన్ని తీసుకువచ్చి,ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మెడికల్ కళాశాలలకు కేంద్రం నిధులను కేటాయించాలి

### వరంగల్ ఎంపి డాక్టర్.కడియం.కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(8)** తెలంగాణ గ్రామీణ మెడికల్ కళాశాలలకు కేంద్రప్రభుత్వం నిధులను కేటయించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య విద్య ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచ దానికి కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించాలంటూ పార్లమెంట్లో వరంగల్ఎంపీ ప్రశ్నించారు. ప్రధానంగా గ్రామీణ మెడికల్ కళాశాలల్లో డాక్టర్లు సిబ్బంది అధ్యాపకుల నియామకాలు ల్యాబ్స్ లైబ్రరీలు హాస్టళ్లు వైద్య పరికరాలు డయాగ్నస్టిక్ టూల్స్ గ్రామీణ సేవలకు ప్రోత్సాహకాలు వంటి అంశాలపై వరంగల్ ఎంపీ వివరణ కోరారు.లోక్సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానమిచ్చారు.కొత్తమెడికల్ కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు 2023 నిబంధనల ప్రకారం తప్పనిసరి చేస్తూ అధ్యాపకుల హాజరు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారాపర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.2024-25లో ఎన్హెచ్ఎం కింద తెలంగాణకు 67.16 కోట్లు,ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.208.82 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దూర ప్రాంతాల్లో పనిచేసేడాక్టర్లకుప్రత్యేక భత్యాలు నిపుణులకు గౌరవ వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర పథకం కింద తెలంగాణలోని 9 మెడికల్ కళాశాలలకు 511పీజి సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్కు 92 సీట్లకు మొదటి దశల 89 సీట్లకు 7.47 కోట్లు విడుదల చేయాగ, రెండో దశలో 3 సీట్లకు 2.15 కోట్లు విడుదల చేసినట్లు తెలియజేశారు.ఈసంద ర్భంగాగ్రామీణ మెడికల్ కళాశాలల్లో సదుపాయాలను కల్పించడంతోపాటు సిబ్బంది కొరత లేకుండా చూడాలని ఎంపీ కోరారు. మెడికల్ కళాశాలలకు మరిన్ని ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

## అన్నా - చెల్లెళ్ల బంధం ఎంతో పవిత్రమైనది

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు

### సోదరీమణులందరికీ ముందస్తుగా రాఖీ పండగ శుభాకాంక్షలు



**కాటారం,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలంలో శుక్రవారం రోజున టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల, కొయ్యూరు మాజీ ఉప సర్పంచ్ మమత లు దుద్దిళ్ల శ్రీనుబాబుకు ముందస్తుగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు మాట్లాడుతూ..మన భారతీయ సంస్కృతిలో అన్నా – చెల్లెళ్ళ బంధం ఎంతో పవిత్ర మైనదని,రాఖీ పండుగ ఈ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటా సంతోషం,ఆనందం వెల్లి విరియాలని కోరుకుంటూ, అన్నలు చెల్లెళ్ళ ను రక్షించేల సమాజాన్ని రక్షించేల మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరుకుంటూ ముందస్తుగా సోదర సోదరీమణులకు అందరికి రాఖి పండుగ శుభాకాంక్షలు తెలియజేశాడు.



## ప్రజల కోరిక మేరకు సమాచార హక్కుచట్టం వివరాలందించాలి

◆ తెలంగాణ రాష్ట్రప్రధానసమాచార కమిషనర్ డాక్టర్,జి.చంద్రశేఖర్ రెడ్డి







**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(7)** ప్రజల కోరిక మేరకు సమాచార హక్కుచట్టం వివరాల్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్,జి.చంద్రశేఖర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్కుమార్,డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ముఖ్య అతిథులుగా పాల్గొని వివిధశాఖల అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు అంతకు ముందు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్,రాష్ట్రసమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మొహిసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డి.సి.పి.రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్లు మర్యాద పూర్వక ఆహ్వానంతో కలసి పూల బోకేలను అందించి ఘనంగా స్వాగతంప లికారు.ఈసందర్భంగా వనమహెూత్సవం నుపురస్కరించు కొనిమొక్కలనునాటా రు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొనిమాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు.ఆర్టిఐ క్రింద ప్రజలు కోరిన సమాచారం అందించుటలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పరిచారు.సిబ్బంది ధైర్యంగా ఉండాలని ఆర్టిఐకి భయపడరాదన్నారు.జాప్యం చేస్తేనే ఇబ్బందులు ఎదురవు తాయని 30 రోజుల గడువును ఉంటున్నందున ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.తక్కువ సమాచారం ఉంటే త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవా లన్నారు.సమాజంలోజవాబుదారీ తనం పెంచేందుకుపారదర్శకతతో పనిచేసే విధంగా సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిజిస్టర్లను నిర్వహించాలన్నారు.అదే విధంగా మూడు నెలలకు ఆరునెలలకు ఇచ్చేనివేదికలను నిర్ణీత సమయానికిఅందజేయాలన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులు సమగ్రంగా చదివి అర్థం చేసుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు.ఈసమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి సారే చీర సమర్పణ

◆ భూపాలపల్లి వాసవి దేవాలయంలో శ్రావణ వరలక్ష్మీ వ్రత వేడుకలు





**భూపాలపల్లి,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆదేశాల ప్రకారం సారే చీరె సమర్పించారు.వాసవి క్లబ్ భూపాలపల్లి,వనిత కామాక్షి క్లబ్ భూపాలపల్లి, వాసవి క్లబ్ రామప్ప,వాసవి క్లబ్ కాటారం ల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొని మొదట అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి,సొన్నాయి మేళాలతో ర్యాలీ గా బయలుదేరి ఆలయానికి చేరుకుని అమ్మవారికి ఓడి బియ్యం,సారే చీరె,పండ్లు,ఫలహారాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి భక్తులకు వరలక్ష్మీ వ్రతం గురించి వివరించాడు.అష్టలక్ష్మీ ల్లో వరలక్ష్మీ దేవికి ప్రత్యేక స్థానం ఉందని,మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని తెలిపాడు.శ్రీహరికి ఇష్ట మైన,పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని అన్నాడు.సర్వ మంగళ సంప్రాప్తి కోసం,సకలాభీష్టాల కోసం,నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్య స్త్రీలు ఈ వ్రతం చేస్తారని పేర్కొన్నాడు.దక్షిణ భారత దేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయాల్లో ఆచ రిస్తారని,ఎవరు ఏ పద్ధతులు పాటించిన శ్రీ లక్ష్మీని కొలిచే తీరు మాత్రం అందరిది ఒక్కటే అని తెలిపాడు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు. నాలుగు మండలాల నుండి ఆర్యవైశ్యులు వచ్చి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో అమ్మవారి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు గాను ఆలయ కమిటీ పక్షాన ఆలయ కమిటీ అధ్యక్షుడు లెంకలపెల్లి రమేష్ అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాలుగు క్లబ్బుల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు,క్లబ్ ల సభ్యులు,అధిక సంఖ్యలో మహిళలు,జిల్లా స్థాయి నాయకులు,మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జల సంరక్షణకు విస్తృత చర్యలు తీసుకోవాలి

◆ ప్రతి వర్షపు చుక్కను భూమిలో ఇంకింప చేయాలి ◆ ఇందిరమ్మ ఇండ్ల పూర్తికి లబ్ధిదారులకు సహకరించాలి

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(8)** జలసంరక్షణకువిస్తృత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని వసంత ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ డివిజన్లోని గ్రామాలలో జలసంరక్షణ ఇందిరమ్మ ఇండ్లు వన మహెూత్సవం కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ముందుగా జల సంరక్షణ కార్య క్రమాల ప్రగతిని అడిగి తెలుసు కున్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్లోని విశ్వనాధపురం, రాఘవాపూర్ తానేదారిపల్లి కొత్తపల్లి తాటికొండ ఇప్పగూడెం మీదికొండ రంగరాయ గూడెం తదితర గ్రామాలలో కొండలు గుట్టలున్న ప్రాంతాలలో జలసంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు నిధులు సమృద్ధిగా ఉన్నాయని, అందుకు తక్షణ చర్యలుతీసుకోవాలన్నారు.అందుకొరకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని అటవీ శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని ఫాం పాండ్స్ చెక్ డ్యామ్స్ వాటర్ షెడ్స్ రీఛార్జ్ బోర్స్ వంటివి ప్రభుత్వ భూములే కాకుండా ప్రైవేటు భూములలో కూడా చేపట్టవచ్చునన్నారు. ముందుగా రైతులతో సమావేశం ఏర్పాటుచేసి వ్యవసాయ సాగుకు కావలసిన పరికరాలను అందించా లన్నారు.వ్యవసాయం సేద్యంచేస్తూ ఉత్పత్తులతో ప్రగతి సాధిస్తున్న రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు సంబంధిత పరికరాలను సబ్సిడీపై మంజూరు చేయాలన్నారు కట్టర్స్ స్ప్రేయర్స్ వంటి యంత్ర పరికరాలు అందించి మరింత ప్రోత్సహించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లప్రగతిని సమీక్షిస్తూ క్షేత్ర స్థాయిలో సాంకేతిక సమస్యలు పరిష్కరించడంజరిగిందనితెలియ జేస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగేందుకు సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.ఇసుక ఇటుక కంకర మొరం ఐరన్ వంటి సామాగ్రి ధరలను నియంత్రించడమే కాక లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలన్నారు.దానితో పాటు మేస్త్రిల చార్జీలను నియంత్రింప చేస్తూ లబ్ధిదారుల ఇండ్లను వేగ వంతంగా పూర్తి చేసేందుకు సహక రించాలన్నారు.వన మహెూత్సవ కార్యక్రమంపై మాట్లాడుతూ వంద శాతం మొక్కలు నాటి ప్రగతి సాధించాలన్నారు. ప్రతి మొక్క జియో ట్యాగ్ చేయాలన్నారు.జాతీయ కుటుంబ లబ్ది పథకం కింద అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి ఆర్థికంగా చేయూత అందించాలన్నారు.ఈసమీక్ష సమావేశంలో స్టేషన్ఘన్పూర్ తాహశిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో విజయశ్రీ, ఏపీవో ప్రేమయ్య పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## మన జిల్లా-మన నీరుకు కేంద్రం ప్రశంసల వెల్లువలు

### విభిన్నమైన ఆలోచనకి శ్రీకారం చుట్టిన కలెక్టర్కు అభినందనలు

### జల శక్తి సెక్రెటరీ అర్చన వర్మ ఐఏఎస్

**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(8):**భవిష్యత్ తరాల వారికి నీటి ఏద్దడి సమస్య లు రావద్దన్న బృహత్ ఆలోచనతో మన జిల్లా మన నీరు అనే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగానే ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో ఆసుపత్రిలో ఇలా ప్రతి ప్రభుత్వ సంస్థలలో ఇంకుడు గుంతలను నిర్మించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ముందుగా కలెక్టరేట్లో క్యాంప్ ఆఫీస్ ఆవరణలో అతి తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను ఎలా నిర్మించవచ్చోనని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివిధ శాఖలకు చెందిన అధికారులు భాగస్వామ్యంతో అఇంకుడు గుంతను నిర్మించి చూపించారు.కలెక్టర్ ఆదేశాలను ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్న వివిధ శాఖల అధికారులు వారికి ఇచ్చిన టార్గెట్స్ అతి తొందరగా పూర్తి చేశారు.అలా ఇప్పటివరకు 7175 ఇంకుడు గుంతల నిర్మాణాలను పూర్తి చేశారు.ఇప్పుడు ఈఅంశం రాష్ట్ర కేంద్ర స్థాయిలో ఒక చర్చ నీయంశంగా మారింది.సెక్రటరీ మినిస్ట్రీ అఫ్ జలశక్తి, నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ ఐఏఎస్ సోషల్ మీడియా వేదికగా కలెక్టర్ అలాగే జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తు పోస్ట్ చేసారు.ఒక్క నీటి బొట్టు వృధా కాకుండా చేపట్టిన ఇంకుడుగుంత నిర్మాణలు అందరికి స్ఫూర్తి దాయకమని అభినందించారు ఇంతటి మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్కుజిల్లా అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎప్పుడు రొటీన్గా ఉండే కార్యాలయం విధులతో పాటు ఇలాంటి కార్య క్రమాలు చేయడం వల్ల సామజిక బాధ్యత పెంపొందుతుంది.ఏదైనా మంచిపనిచేయండనిచెప్పేముందు మనంధరం దాన్ని ఆచరించాలని తెలిసేలా చేసిన కలెక్టర్కి ధన్యవాదములు.అలాగే ఇంత మంచి కార్యక్రమాలు చేసిన అధికారులు.వారు భవిష్యత్లో ఎక్కడ పని చేస్తున్న జిల్లా ప్రజలు గుర్తు చేసుకుంటారు.జడ్పీసీఈఓ మాధురిషా, డిఆర్డిఎ పిడి వసంతలుమాట్లాడుతూ,ఇంకుడు గుంతల నిర్మాణం ప్రాధాన్యత గురించి ప్రజలకు క్షుణ్ణంగా తెలియాలంటే ప్రభుత్వ అధికారులుగా ముందు మనం పని చేసే చోట నిర్మించాలని కలెక్టర్ చెప్పడం మాఅధికారు లందరికి చాలా బాగా నచ్చిందని తెలిపారు.అందుకే దీన్ని ఒక ఆఫీస్ టార్గెట్లా తీసుకోకుండా వ్యక్తిగత సామాజిక బాధ్యతగా తీసుకోని.మాకు ఇచ్చిన టార్గెట్ కంటే దాదాపు అన్ని శాఖల అధికారులం ఎక్కువగా చేసామని తెలిపారు.ఇంత గొప్ప కార్య క్రమానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు రావడంచాలాసంతోషంగాఉందని విభిన్న ఆలోచనలతో ముందుకు పోతున్న జిల్లా కలెక్టర్ నిజంగా మాకు రోల్ మాడల్గా నిలుస్తున్నారని కొనియాడారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం



**జనగామ నవభూమి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్లో జరిగిన లింగాల ఘనపూర్ మండలం వడిచర్ల గ్రామ ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం స్టేషన్ఘనపూర్ పట్టణ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్లో జరిగిన మండలంలోని అక్కపెల్లిగూడెం గ్రామవాస్తవ్యులు యార ఎల్లారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి,పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు

### మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సభ్యులకు సన్మానం

**కాటారం,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:**కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య లు శుక్రవారం రోజున టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు రాఖీ కట్టి ముందస్తుగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన శ్రీను బాబును కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మరియు డైరెక్టర్లు తిరుపతి రావు,రమేష్,శ్రీనివాస్ లను దుద్దిళ్ల శ్రీనుబాబు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.రైతు సంక్షేమానికి పాటుపడాలని,పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.వారితో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కొయ్యూరు మాజీ ఉప సర్పంచ్ మమత,పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు,యువజన నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ శనివారం 09, ఆగస్టు,2025

# పేద ప్రజల పెన్నిధి పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 8:**-పండుగ సాయన్న ముదిరాజ్ ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ సాయన్న సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని అతను మంచి పరాక్రమవంతుడు, బలశాలని అన్నారు.అతను ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడు. ఆ రోజుల్లో పెత్తందారులు, దేశ్ ముఖ్ ల, కరణం పటేల్, భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ ఆధిపత్యానికి అడ్డు అదుపు లేకుండా పోతున్న తరుణంలో ఇవన్నీ చూసి సాయన్న దళాన్ని ఏర్పాటు చేసుకొని సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మట ధనవంతులను, భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు.బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ తరుణ్ కుమార్ సార్, చంటి, గోపీచంద్, సాయి కిరణ్, జానకిరాముడు, కార్తీక్, గణేష్, జీవన్, వాసు, సాయి, అజయ్ పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి గణేష్ యూత్ భరోసా..!

**50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల అందజేత!**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 08 :**జనగామ జిల్లా పాలకుర్తి పట్టణానికి చెందిన గాదెపాక రమేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా,బాధిత కుటుంబ సభ్యులను గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేసి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ గౌరవ అధ్యక్షులు గాదెపాక బాబు, కమిటీ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, కమిటీ పెద్దలు నంద్యాల ఉమాకర్, గాదెపాక మల్లేష్, కిరణ్, శ్రీధర్,ఇరుగు సోమన్న, నరసింహ, ఎల్లేష్, అశోక్,గణేష్ ,విశ్వాస్, ప్రశాంత్, గణేష్ ,రాజు, మహేందర్ మచ్చ ,ప్రశాంత్ (పల్లి ),రవి, అభిలాష్, ప్రసాద్, అజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రాములు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి


**బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 08:**జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన,రేషన్ డీలర్ వర్ధమాను రాములు ఇటీవల మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశ్, మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు, మండల,గ్రామ బీఆర్ఎస్ నాయకులు కారుపోతుల బిక్షపతి, కుతాటి నర్సింహులు, బొందుగుల యాకయ్య, తోటకూరి కిష్టయ్య, చింత యాదగిరి,ఉప్పల్ రెడ్డి, యాదగిరి,తదితరులున్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్

**కాటారం,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో శుక్రవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.వివరాలోకి వెళితే బయ్యారం గ్రామంలో ఇటీవల కాలంలో హఠాత్ మరణం చెందిన జాగిరీ శరత్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అలాగే కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి,ఎర్రగుంట పల్లె గ్రామాలలో గుర్రాల నరసింహులు దంపతులు ఇటీవల ప్రమాదానికి గుర్రై, చికిత్స పొంది ఇంటికి రావడంతో విషయం తెలుసుకుని వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నాడు.గారెపల్లి లో మేకల అశోక్ కొద్ది రోజులుగా లివర్ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారని తెలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసు కొన్నారు.అనంతరం కాటారం గ్రామంలో ఇటీవల మరణించిన నాయిని లచ్చయ్య కుటుంబసభ్యుల ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువనాయకుడు జక్కు రాకేష్,మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వూర వెంకటేశ్వర్ రావు,కొండగొర్ల వెంకటస్వామి,గాలి సడువళి, తోట జనార్ధన్,జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్,తైనేని సతీష్,వంగల రాజేంద్ర చారి, ఎండీ.మున్వర్,ఘంట శ్రావణ్,చీమల వంశీ,మానం రాజబాపు,కొడపర్తి రవి,పైడాకుల మహేందర్,బొడ్డు సుధాకర్,కాటారం రాజమౌళి,బోడ తిరుపతి,శ్రీ రాముల రజినీకాంత్,పాగే రజాకర్,పోడేటి లింగయ్య,గంట సమ్మయ్య,జిమ్మిడి వంశీ,ఎండీ. జమీర్,ఎండీ.సిరాజ్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










## సోమేశ్వర ఆలయంలో

# ఝాన్సీరాజేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు

◆ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 08:** ఇచ్చిన హామీ ప్రకారం ఆలయ ప్రాంగణంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన టిపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి దంపతులు.జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ ప్రముఖ అంతర్జాతీయ హృద్రోగ నిపుణుడు డా. హనుమాండ్ల రాజేందర్ రెడ్డి దంపతులు తమ 43వ పెండ్లి వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డిల కుమారుడు రాజా రామ్మోహన్ రెడ్డి కూడా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే, తాను రాజకీయ రంగప్రవేశం చేసిన రోజున ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ,పాలకుర్తి ఆలయ ప్రాంగణంలో గెస్ట్ హౌస్ (సత్రం) నిర్మాణానికి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు భూమి పూజ నిర్వహించారు. ఈ గెస్ట్ హౌస్ నిర్మాణం పూర్తిగా తమ స్వంత నిధులతో చేపడతామని వెల్లడించారు.భవిష్యత్తులో పాలకుర్తి ఆలయాన్ని దర్శించుకునే భక్తులకు విశ్రాంతి, వసతి కల్పించేందుకు సౌకర్యవంతమైన గెస్ట్ హౌస్ అవసరమని భావించి, ఈ నిర్మాణానికి ముందడుగు వేశామని ఝాన్సీరెడ్డి తెలిపారు.భూమి పూజ అనంతరం మీడియాతో మాట్లాడిన హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తమకు ఇచ్చిన గౌరవం, ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఈ నేలకు మేము ఎంతో ఋణపడి ఉన్నామన్నారు. పాలకుర్తి ప్రజలకు ఎంత చేసినా అది తక్కువేనన్నారు. పాలకుర్తి అభివృద్ధి కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేలా, మౌలిక సదుపాయాలు కలిగిన వసతి గృహం నిర్మాణం ద్వారా భక్తులు, యాత్రికులు ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, పట్టణ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీహార్‌లో ఓట్ల తొలగింపు అప్రజాస్వామికం

◆ ఎస్ఐఆర్‌ను వెంటనే నిలిపివేయాలి

◆ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 08:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా,గాయాల బాబు అధ్యక్షతన నియోజకవర్గ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కేంద్రంలోని ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న ఎస్ఐఆర్ ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మామిండ్ల రమేష్ రాజా మాట్లాడుతూ...కేంద్రంలో అధికారంలో ఉన్న ఫాసిస్టు ప్రభుత్వం బిజెపి ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను అమలు చేస్తుందని,అందుకు రాజ్యాంగ వ్యవస్థల్ని ఉపయోగిస్తుందని ఆయన తెలిపారు.అందులో భాగంగానే ఎన్నికల కమిషన్ ను ప్రభావితం చేస్తూ బీహార్ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ను అమలు చేస్తున్నారని తెలిపారు.దీని అమలు ఫలితంగా బీహార్ రాష్ట్రంలో 64 లక్షల మంది బిహారీలు ఓటు హక్కును కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్ ఐ ఆర్ అమలకు ప్రభుత్వం తీసుకున్న విధానాలు సరైనవి కావని ఓటర్ల పౌరసత్వాన్ని నిరూపించే అధికారం ఎన్నికల కమిషన్ కు లేదని, అది హోం శాఖ పరిధిలోని ఆయన తెలిపారు.ఆ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చెందిన ఓటర్లను, పెద్ద ఎత్తున మైనార్టీ ఓటర్లను, నిరక్షరాస్యత కలిగిన ఓటర్లను తొలగించారని తెలిపారు.బీహార్లో ఎన్నికల సమయంలోనే ఎస్ ఐ ఆర్ ను అమలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. దీర్ఘకాలికంగా చేయాల్సిన దానిని తక్కువ సమయంలోనే పూర్తి చేసి బీజేపీ ఆర్ఎస్ఎస్ లక్ష్యాన్ని అమలు చేయడం సరికాదన్నారు.ఇది ఎన్నికల విశ్వసనీయతను దెబ్బతీస్తుందని తెలిపారు. పూర్తిగా ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తున్నదని ఈ పరిణామాలు తెలియజేస్తున్నాయని తెలిపారు.పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఇప్పటికి సరైన సమాధానం చెప్పలేకపోతుందని,ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎస్ఐఆర్ ను దేశవ్యాప్తంగా అమలు చేసే ప్రమాదం ఏర్పడుతుందని, దీనివలన భారతదేశ ప్రజలు ఓటు ఆయుధాన్ని కోల్పోతారని రమేష్ రాజా వివరించారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని భారత పాలకులు అపహస్యపాలు చేస్తున్నారని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజానీకం వీధుల్లోకి వచ్చి పోరాటాలను నిర్వహించాలని, ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా లిబరేషన్ విస్తరిస్తుందని, జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య తెలిపారు. చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంలో లిబరేషన్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజలకు అందించాలని అన్నారు.స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల వద్దకు వెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో లిబరేషన్ ప్రతినిధులు పోటీ చేయాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, తూర్పాటి సారయ్య, గ్యార రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పరిస్థితి ధాన్యం అమ్మబోతే అడవి..

# ఎరువులు కొనబోతే కొరివి..

◆ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ దామరచర్ల, నవభూమి ఆగస్టు 8:-** రైతులు తమ ఉత్పత్తులు అమ్మబోతే అడవి ఎరువులు కొనబోతే కొరివిలా ఉందని రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య అన్నారు. దామరాచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 13న నల్లగొండలో క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నిరసనలు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి వాటిని పూర్తిస్థాయిలో రద్దు చేయకుండా తాత్కాలిక ఉపసహరించుకోవటం సరికాదన్నారు. రైతులకు భవిష్యత్తులో నష్టం జరిగే పరిస్థితి ఉందని నల్ల చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని లేని పక్షంలో రైతుల్ని కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేసి స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయాలని అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఎన్ని మాయ మాటలు చెప్పినా కూడా రైతులకు ప్రయోజనం ఉండదని వారన్నారు. రైతుల పరిస్థితి కొనబోతే కొరివి అమ్మపోతే అడవి అన్న చందంగా ఉన్నది తప్ప నేడు ఎరువుల కోసం పడిగాపులు కాసి కొందామని చూసినా కూడా ఎరువులు అందుబాటులో లేకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలు కోరినట్లయితే ఎరువులు, విత్తనాలు రైతులకు సబ్సిడీ మీద అందించాలన్నారు. రైతుల దగ్గర ఉన్న వరి ధాన్యాన్ని రూ.2200 నుండి 2300 కు కొనుగోలు చేసి ఇవ్వాలా రైతుల దగ్గర నుండి ధాన్యం వెళ్ళిపోగానే రూ.3000 నుండి 3500 వరకు ధాన్యాన్ని అమ్ముతున్నారన్నారు. పత్తి, మిర్చి, అపరాలు అన్నిటిని రైతులు నిలవంచుకునేందుకు ఒక మండల కేంద్రంలో గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. సమస్యల మీద రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో దామరచర్ల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ కుమార్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ధానావత్ శాంత, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత లింగనాయక్, మండల సమితి సభ్యులు జమ్మల కోటయ్య పేరుపొంగు లక్ష్మయ్య పేరుపొంగు సైదులు పోలేపల్లి లక్ష్మయ్య పున్నయ్య ఈ ఇరిమియా దావీదు సైదమ్మ పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**కాటారం,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రం లోని అయ్యప్ప దేవాలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా కాటారం మండల ఆర్యవైశ్య మహిళ లు ప్రత్యేక పూజలు,వ్రతాలు చేసి,ఒకరికొకరు పసుపు బొట్టు ఇచ్చుకుంటూ,వాయినాలు ఇచ్చి పుచ్చు కొన్నారు.శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక వ్రతాలు చేస్తారు. అష్టైశ్వర్యాలు,ఆయు రారోగ్యాలతో,శుక సంతోషాలతో కుటుంబం వర్ధిల్లాలని ఆ అమ్మవారిని వేడుకుంటారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాటారం మండల ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలి**

**దృఢమైన లక్ష్యంతో సాధించేందుకు కృషి చేయాలి**



**జనగామ నవభూమి ప్రతినిధి:** విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.గురువారం పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను విద్యాశాఖ అధికారి భోజన్న మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారస్వామిలతో కలెక్టర్ కలసి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈసందర్భంగా9వ10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ భవిష్యత్తులో ఏమి కావాలను అనుకుంటున్నారని ప్రశ్నిస్తూ? సమాధానాలు రాబట్టారు.ఎంచుకున్న స్థాయిని బట్టి ప్రణాళికబద్ధంగా కృషి చేయవలసి ఉంటుందన్నారు.ప్రతిఒక్కరూ డిగ్రీ తప్పనిసరిగా పాస్కావాలన్నారు. సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు.మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా? భోజనం ఎలా ఉంటున్నది?ఇప్పుడు ఏమేం పెట్టారని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫాంల వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థు లందరూ కష్టపడి చదవాలని క్రమశిక్షణతో ఎదగాలన్నారు. భవిష్యత్తులో ఏమి కాదలుచు కున్నారోఇప్పటినుండిప్రణాళికగా ఎంచుకొని లక్ష్యం సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.కలెక్టర్ వెంట మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కాటారం,ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజక వర్గం లోని కాటారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముక్తి తిరుపతి నూతనంగా గృహాన్ని నిర్మించుకుని శుక్రవారం రోజున నూతన గృహ ప్రవేశం జరుపు కోగా,ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పాల్గొని బిఆర్ఎస్ నాయకుడు తిరుపతికి శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ కార్య క్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ధర్నా

**తిరుగు ప్రయాణమైన కాంగ్రెస్ శ్రేణులు**

**రాష్ట్ర కో ఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ ఎలక్షన్ అడిషనల్ ఇంచార్జ్ పులి గణేష్ గౌడ్**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 07:**చలో ఢిల్లీ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు, ఉద్యోగ, విద్య ఉపాధి రంగాలలో రిజర్వేషన్ల సాధనకై,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఇతర మంత్రులు,ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,ఎమ్మెల్యేలు మామిడాల యశస్విని రెడ్డి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల పిలుపుమేరకు...న్యూఢిల్లీ జంతర్ మంతర్ లో 6,7 తేదీలలో ధర్నా మహా సభలో పాల్గొని ముగించుకుని,గురువారం సాయంత్రం ఐదు గంటలకు సర్దార్ సాంగ్ రైల్వే స్టేషన్లో చేరుకున్న ఓ బి సి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర కోఆర్డినేటర్, వరంగల్ పార్లమెంటు ఎలక్షన్ అడిషనల్ ఇన్చార్జి, పులి గణేష్ గౌడ్, కారు పోతుల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ,దేశ గాని నాగరాజు, టి శ్రీనివాసన్ వైస్ చైర్మన్, మెరుగు శ్రీనివాస్, ముసరం రవీందర్, పెరిమండ్ల గుట్టయ్య గౌడ్ ఎంపిటిసి నైనాల, అయిత రాజు,ముస్కు సుధాకర్,బత్తుల రాజు కుమార్, జానపాటి రవి, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొని తమ స్వ గ్రామాలకు తిరుగు ప్రయాణం అయినారు.



